




# వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

మంగళవారం,
మే 27, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-



2లో

## దేశవ్యాప్తంగా వెయ్యి దాటిన కరోనా కేసులు

న్యూఢిల్లీ, మే 26: దేశవ్యాప్తంగా కొవిడ్-19 కేసులు పెరుగుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో గతవారం 99 కేసులతోపాటు మొత్తం కరోనా పాజిటివ్



2లో

## భారతీయ సంస్కృతి ప్రపంచానికి ఆదర్శం



## రాష్ట్రంలోకి నైరుతి

సీమలో ప్రవేశం.. కావలి వరకూ విస్తరణ

# తిరిగి వచ్చిన తర్వాత హాజరవుతా

**ఫార్ములా-ఈ రేసు కేసులో ఏసీబీ నోటీసు.. రేపు విచారణకు రావాలని ఆదేశం**

**ముందే నిర్ణయించిన షెడ్యూలు ప్రకారం విదేశాలకు వెళ్తున్నా**

**'నేషనల్ హెరాల్డ్'లో రేవంత్ పాత్రపై బీజేపీ నేతలు మాట్లాడడం లేదేమని నిలదీత**

హైదరాబాద్,: ఫార్ములా–ఈ కారు రేసు కేసులో మరో కీలక పరిణామం. ఈ కేసులో అవినీతి, అవకతవకలకు సంబంధించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, అప్పటి మునిసిపల్, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్‌కు ఏసీబీ మరోసారి నోటీసులు జారీ చేసింది. ఈనెల 28న (బుధవారం) తమ ఎదుట విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో స్పష్టం చేసింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఫార్ములా–ఈ కారు రేసు నిర్వహించిన సంగతి తెలిసిందే. అయితే, ఈ రేసు నిర్వహణలో అక్రమాలు జరిగాయని, ప్రభుత్వ ఖజానాకు రూ.54.88 కోట్ల నష్టం జరిగిందని, దీనిపై దర్యాప్తు జరపాలంటూ గత ఏడాది అక్టోబరు 18వ తేదీన మునిసిపల్, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.దానకిశోర్ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)కి ఫిర్యాదు చేశారు. అప్పట్లో క్యాబినెట్, ఆర్థిక శాఖ ఆమోదం తీసుకోకుండానే ఫార్ములా–ఈ ఆపరేషన్స్ లిమిటెడ్ (ఎఫ్ఈవో)కు హెచ్ఎండీఏ ఈ చెల్లింపులు చేసిందని పేర్కొన్నారు. ఈ రేసు నిర్వహణకు, హెచ్ఎండీఏకు ఎటువంటి సంబంధం లేదని కూడా తెలిపారు. ఈ నేపథ్యంలోనే, కేసు నమోదు చేసిన ఏసీబీ.. దర్యాప్తు ప్రారంభించింది. ఇందులో భాగంగా ఇప్పటికే ఒకసారి కేటీఆర్‌ను ఏసీబీ ప్రత్యేక బృందం సుదీర్ఘంగా విచారించింది. అవసరమైతే మరోసారి విచారణకు



2లో



# కడపలో మహా సంబరానికి సర్వం సిద్ధం

- మూడ్రోజుల మహానాడు కోసం కనీవినీ ఎరుగని రీతిలో ఏర్పాట్లు
- మొదటి రోజు 23 వేల మంది ప్రతినిధులతో సభ
- సంస్థాగత నిర్మాణం, భావి కార్యాచరణపై చర్చ
- ఏపీవి 14, తెలంగాణవి 5, ఉమ్మడి తీర్మానాలు 4
- ఎల్లుండి 5 లక్షల మందితో భారీ బహిరంగ సభ
- కడప చేరుకున్న సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్



# తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలుపుతాం

**సంపద సృష్టించి ప్రజలకు పంచుతాం**


**త్వరితగతిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేస్తాం**

**ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడి**

**నాగర్‌కర్నూల్, రంగారెడ్డి జిల్లాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం**

2లో

అచ్చంపేట/ఆమనగల్లు: 'ప్రజాప్రభుత్వంలో సమగ్ర ప్రణాళికతో సంపద సృష్టించి ప్రజలకు పంచుతాం. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని లూటీ చేసింది. మేము గాడిలోకి తెచ్చి రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలుపుతాం. ప్రపంచం మొత్తం ఇప్పుడు తెలంగాణ వైపు చూస్తోంది. మేం తెచ్చిన ప్రతి పథకం దేశానికి రోల్ మోడల్‌గా నిలుస్తోంది.. ఇప్పటికే



2లో

## నేను మౌనంగా ఉండడం వాళ్లకు నచ్చడం లేదు

- అమ్ముడుపోయానన్న జగన్ ఆరోపణలను ఖండించిన విజయసాయిరెడ్డి
- వైసీపీలోని ఓ కోటరీయే తనపై దుష్ప్రచారం చేస్తోందని ఆరోపణ
- కృష్ణ గారి కుటుంబంతో ఉన్న అనుబంధంతోనే ఆదిశేషగిరిరావు ఇంటికి వెళ్లానని వెల్లడి
- టీడీ జనార్ధన్‌తో భేటీ యాదృచ్ఛికమేనని స్పష్టీకరణ
- లిక్కర్ స్కామ్‌లో తనను ఇరికించే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన
- ఈ జన్మలో టీడీపీలో చేరనని వ్యాఖ్య

# వాళ్లకు టెర్రరిజమే టూరిజం

- పాకిస్తాన్ ఆలోచన అలాగే ఉంది
- మనం పర్యాటకాన్ని ప్రోత్సహిస్తే పాక్ ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోంది
- పాక్ ప్రజలు ఇకనైనా మేల్కొనాలి
- రోటీ కావాలో తూటా కావాలో తేల్చుకోండి

2లో

పాకిస్తానీయులకు ప్రధాని మోదీ హితవు



# టీజేఎఫ్ రజతోత్సవ సభలను విజయవంతం చేయాలి

### జిల్లా అధ్యక్షుడు గుండగోని



మిర్యాలగూడ , మే 26:- (వార్త మిర్రర్) ఈనెల 31న హైదరాబాద్ జలవిహార్ లో నిర్వహించనున్న టీజేఎఫ్ రజతోత్సవ సభలను విజయవంతం చేద్దామని టీయూడబ్ల్యూజే (హెచ్-143) జిల్లా అధ్యక్షులు గుండగోని జయశంకర్ గౌడ్ అన్నారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని ఎంపిడిఒ కార్యాలయ హాలులో యూనియన్ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమ సంస్థగా టీజేఎఫ్ కీలకపాత్ర పోషించిందన్నారు. రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు అన్నెబోయిన మట్టయ్య మాట్లాడుతూ రాష్ట్ర మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ నేతృత్వంలో ఏర్పడిన తెలంగాణ జర్నలిస్టుల ఫోరం అన్ని రాజకీయ పార్టీల నాయకులను ఏకతాటిపైకి తీసుకువచ్చి బలమైన ఉద్యమాన్ని నిర్మించి, గల్లీ నుంచి ఢిల్లీ దాకా పోరాటాలు కొనసాగించిందన్నారు. నాటి పోరాట ఘట్టాలు ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలిచాయని వివరించారు. జలవిహార్ లో నిర్వహించనున్న జర్నలిస్టుల జాతరకు అధిక సంఖ్యలో జర్నలిస్టులు తరలివచ్చి రజతోత్సవ సభలను విజయవంతం చేయాలని కోరారు. రజతోత్సవ మహాసభ పోస్టర్ ను ఆవిష్కరించారు. సమావేశంలో టీయూడబ్ల్యూజే (హెచ్-143) మిర్యాలగూడ నియోజకవర్గ కమిటీ, మిర్యాలగూడ పట్టణ, మండల కమిటీ నూతన కార్యవర్గాలను ప్రకటించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శేషరాజుపల్లి వీరస్వామి, జిల్లా సహాయ కార్యదర్శి దండ భాస్కర్, జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి మల్లె నాగిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు విరగని లక్ష్మీనారాయణ, బొంగరాల మట్టయ్య పాల్గొన్నారు. టీయూడబ్ల్యూజే హెచ్-143 మిర్యాలగూడ నియోజకవర్గ నూతగౌరవ అధ్యక్షులుగా వల్లాల వేణు, లీగల్ అడ్వైజర్లుగా బి. వేణుగోపాల్ రారావు, జె. శ్రీనివాస్,అధ్యక్షులుగా జంగా లక్ష్మణ్ యాదవ్, ఉపాధ్యక్షులుగా దైద రవిందర్, కుంచం వెంకట్, ఎం. రామానుజాచారి, ప్రధాన కార్యదర్శిగా కోయ సునీల్, సహాయ కార్యదర్శులుగా మంద లక్ష్మణ్ ,కాట్రాజ్ అశోక్, దైద వెంకటేశ్వర్లు, బొంగర్ల సైదులు, కోశాధికారిగా ఎం. రామకృష్ణ, కార్యవర్గ సభ్యులుగా కొలిపాక నాగేందర్, పుట్టల నగేష్, జెర్రిపోతుల ప్రసాద్, కందుకూరి సుదర్శన్, చిట్యాల సురేందర్, ములుకూరి వినయ్, దైద నాగరాజు, శీలం వినయ్, ఎన్నికయ్యారు. మిర్యాలగూడ టౌన్, మండల కమిటీ ఎన్నికగౌరవ అధ్యక్షులుగా ఎంఎస్.రెడ్డి, అధ్యక్షునిగా ధనావత్ రమేష్ నాయక్, ఉపాధ్యక్షులుగా కందుకూరి సుదర్శన్. ఎస్డి రోషన్, ప్రధాన కార్యదర్శిగా నడ్డి. శివకృష్ణ, సహాయ కార్యదర్శులుగా పరకాల సురేష్, ఇండ్ల గణేష్ (లోకల్ కేబుల్), కోశాధికారిగా కడియం కరుణాకర్, కార్యవర్గ సభ్యులుగా తిరందాసు విష్ణు, పగడాల నగేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు నూతన కార్యవర్గాన్ని శాలువాలతో సత్కరించి అభినందించారు.

# తెలంగాణ గానకోకిల బెల్లి లలితక్క 26వ వర్ధంతి ఘన నివాళులు

**మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని ఈరోజు తెలంగాణ మలిదశ ఉద్యమం లో తన ఆటపాటలతో తెలంగాణ భావజాలాన్నీ ఊరురా వ్యాప్తి చేసి ప్రజలని చైతన్య పరచి,**



తెలంగాణ కోసం తన జీవితాన్ని త్యాగం చేసి ప్రాణాలు అర్పించిన లేడి గద్దర్ గా మరియు తెలంగాణ గాన కోకిల బెల్లి లలితక్కకు లి26 వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి.. అర్పించడం జరిగింది బెల్లి లలితక్క అక్క కుమారుడైన శ్రీరామ్ మురళీకృష్ణ ఆధ్వర్యంలో.ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు యాదాద్రి భువనగిరి జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి మరియు గుర్రం లక్ష్మీనరసింహారెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి కారుపోతుల వెంకన్న గౌడ్ మాజీ కౌన్సిలర్లు పురుగుల వెంకన్న, బొడ్డుపెల్లి కళ్యాణ్ చక్రవర్తిమార్కెట్ డైరెక్టర్లు ఎం డి సమీరుద్దీన్,పన్నాల శ్రీనివాస్ రెడ్డి మైనార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండి.అయ్యాజ్, ఎండి.షాకీర్ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మెంట నాగేష్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు అవిశెట్టి కిరణ్ ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు నిమ్మల శ్రీను మాజీ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్, లింగయ్య,రాములు మైనార్టీ టౌన్ అధ్యక్షుడు ఎం డి బాబర్, అవిశెట్టి మధు,ఆలకుంట్ల నరసింహ,వెంకన్న,వెంకట్ రెడ్డి, మంటి పెల్లి నరేష్,శివ, తొట్ల సాయి,మణికంఠలి తదితరులు పాల్గొన్నారు....

# కడపలో మహా సంబరానికి సర్వం సిద్ధం



అమరావతి/కడప, మే 26 (ఆంధ్రజ్యోతి): కడప గడపలో తెలుగుదేశం పార్టీ నిర్వహించే పసుపు పండుగకు సర్వం సిద్ధమైంది. కర్నూలు-కడప-చిత్తూరు జాతీయ రహదారిలోని రింగురోడ్డు వద్ద సువిశాలమైన 125 ఎకరాల్లో మంగళవారం నుంచి మూడ్రోజుల పాటు తెలుగుదేశం పార్టీ మహానాడు జరగనుంది. దీనికి సంబంధించి ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. కడప నగరం ఫ్లెక్సీలు, బ్యానర్లతో పసుపుమయంగా మారింది. సోమవారం రాత్రి సీఎం చంద్రబాబు ప్రత్యేక విమానంలో చేరుకోగా.. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి లోకేశ్ కుప్పం నుంచి రోడ్డు మార్గాన వచ్చారు. నాలుగు రోజులుగా మంత్రుల బృందం కడపలోనే మకాం వేసి ఏర్పాట్లను పర్యవేక్షిస్తోంది. ఏడాది పాలనలో కూటమి సాధించిన విజయాలను చర్చించడంతోపాటు ప్రజాపాలనపై వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు అనుసరించాల్సిన వ్యూహాలను మహానాడు వేదికగా చర్చించనున్నారు. కడపలో తొలిసారి నిర్వహిస్తున్న ఈ వేడుక ద్వారా రాయలసీమ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రకటించే అవకాశముంది. లోకేశ్ యువగళం పాదయాత్ర సమయంలో ప్రకటించిన రాయలసీమ డిక్లరేషన్‌ను సవివరంగా చర్చించనున్నారు. మంగళవారం ఉదయం 8.30 గంటలకు ప్రతినిధుల నమోదు కార్యక్రమంతో మహానాడు ప్రారంభమవుతుంది. జాతీయ అధ్యక్షుడు చంద్రబాబుతో ఇది మొదలవుతుంది. ఉదయం 10.30కు ఎగ్జిబిషన్ ప్రారంభిస్తారు. 10.30-10.45 వరకు రక్తదాన శిబిరం నిర్వహిస్తారు. 10.45 నుంచి 11 గంటల వరకు పార్టీ అధ్యక్షుడు, పొలిట్‌బ్యూరో సభ్యులు ఇతర ముఖ్య నాయకులను వేదికపైకి ఆహ్వానించి పార్టీ జెండా ఆవిష్కరిస్తారు. జ్యోతిప్రజ్వలన, పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ విగ్రహానికి పుష్పాంజలి, తెలుగు తల్లి గీతాలాపన జరుగుతాయి. 11.10 నుంచి 11.20 వరకు మరణించిన కార్యకర్తలకు సంతాపం.. 11.20 నుంచి 11.30 వరకు జాతీయ ప్రధాన కార్యదర్శి నివేదిక, 11.30 నుంచి 11.45 వరకు రాష్ట్ర అధ్యక్షుడి ప్రసంగం ఉంటాయి. 23 వేల మంది పార్టీ ప్రతినిధుల సభలో సంస్థాగత నిర్మాణం, విధివిధానాలు, సిద్ధాంతాలు, భవిష్యత్ కార్యాచరణపై కేడర్‌కు నేతలు దిశానిర్దేశం చేయనున్నారు. రెండో రోజు కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై రూపొందించిన తీర్మానాలపై చర్చిస్తారు. మాజీ మంత్రి యనమల కన్వీనర్‌గా ఉన్న మహానాడు తీర్మానాల కమిటీ కసరత్తు పూర్తి చేసింది. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 14 తీర్మానాలు ప్రతిపాదిస్తారు. తెలంగాణలో పార్టీ బలోపేతానికి సంబంధించి ఐదు తీర్మానాలపైన, ఉమ్మడిగా నాలుగు తీర్మానాలపైన చర్చించి ఆమోదిస్తారు. అవసరాన్ని బట్టి తీర్మానాల సంఖ్య పెరిగే అవకాశముందని టీడీపీ వర్గాలు తెలిపాయి. చివరి రోజు గురువారం 5 లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. కడపలో నిర్వహించే మహానాడును టీడీపీ చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. మాజీ సీఎం జగన్ జిల్లా కావడం, సీమలో గతంలో ఎన్నడూ లేని విధంగా 45 అసెంబ్లీ స్థానాలను కూటమి గెలుచుకోవడం, అన్నిటినీ మించి ఉమ్మడి కడప జిల్లాలో ఏడు స్థానాల్లో టీడీపీ కూటమి విజయంతో.. గతానికి భిన్నంగా ఈసారి కడపలో మహానాడు జరపాలని నిర్ణయించారు. ఏర్పాట్లకు వర్షం అడ్డంకిగా మారినా 19 కమిటీలు వేసుకుని పనులను యుద్ధ ప్రాతిపదికన చకచకా చే సేశారు. గత మహానాడుల కన్నా మించి ఇక్కడ ఏర్పాట్లు చేయడం గమనార్హం. అతిథులకు సీమ వంటకాలతో విందు ఇస్తారు. 450 మంది కూర్చునే విధంగా వేదికను రూపొందించారు. పక్కనే సీఎంవో క్యాంపు ఆఫీసు, రక్తదాన శిబిరం, ఫొటో ఎగ్జిబిషన్, డైనింగ్, మీడియా పాయింట్, సమీపంలోనే 300 ఎకరాల్లో పార్కింగ్ ఏర్పాటు చేశారు. సోమవారం వర్షంతో ఏర్పాట్లకు అడ్డంకులు ఏర్పడ్డాయి. మహానాడు ఏర్పాట్లపై మంత్రుల బృందం సమీక్ష నిర్వహించింది. బహిరంగ సభకు జన సమీకరణపై మంత్రులు గొట్టిపాటి రవికుమార్, నారాయణ, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, బీసీ జనార్దన్‌రెడ్డి, ఎమ్మెల్యేలు అమరనాథ్‌రెడ్డి, ఉగ్రనరసింహారెడ్డి, ఆరిమిల్లి రాధాకృష్ణ, చింతమనేని ప్రభాకర్, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య తదితర నేతలు కడప ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. మహానాడులో క్లీనింగ్, బ్యూటిఫికేషన్ కార్యక్రమాలను మంత్రి వాసంశెట్టి సుభాశ్ పరిశీలించారు. స్వచ్ఛ మహానాడు కార్యక్రమానికి డ్రెస్‌కోడ్ జాకెట్లు ధరించాలన్నారు. మంత్రి అచ్చెన్నాయుడు, నిమ్మల, స్వచ్ఛాంధ్ర చైర్మన్ పట్టాభిరాం, బీసీ కార్పొరేషన్ చైర్మన్ సత్యబాబు, పద్మరాజు ఈ కమిటీలో ఉన్నారు. భోజన వసతులపై మంత్రులు అనిత, అనగాని, సవిత, సంధ్యారాణి సమీక్ష నిర్వహించారు. కాగా మహానాడు బందోబస్తులో 5 వేల మంది పాల్గొంటున్నారు. చంద్రబాబు రాత్రి 7.35 గంటలకు కడప ఎయిర్‌పోర్టులో దిగారు. పొలిట్‌బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్, కలెక్టర్, ఎస్పీ ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గాన 8 గంటలకు మహానాడు వేదిక వద్దకు చేరుకున్నారు.

# ఆ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు బంపర్ ఆఫర్.. ఏకంగా 40 శాతం జీతాల పెంపు?

భారతదేశంలో జనాభాకు అనుగుణంగా ఉద్యోగుల సంఖ్య కూడా ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా వివిధ ప్రభుత్వ సంస్థల్లో పని చేసే వారు కూడా అధికంగా ఉంటారు. ఈ నేపథ్యంలో ఇంత మంది ఉద్యోగుల జీతాల పెంపు విషయలో కేంద్రం ఆచితూచి అడుగులు వేస్తూ ఉంటుంది. జీతాల పెంపును నిర్ణయించడానికి వేతన సంఘం వేస్తూ వారి సూచనలకు అనుగుణంగా జీతాలు పెంచుతూ ఉంటుంది. ఈ నేపథ్యంలో ఉద్యోగులు ఎనిమిదో వేతన సంఘ సిఫారసుల కోసం వేచి చూస్తున్నారు. ఆ సిఫారసుల మేరకు జీతాల పెంపు ఉంటుందని ఆశపడుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగులతో పాటు రిటైర్ అయిన ఉద్యోగులు వారి జీతాలు, పెన్షన్లు భత్యాలను సవరించడానికి జనవరి 2024లో అధికారికంగా ప్రకటించిన 8వ వేతన సంఘం త్వరలో ఏర్పాటు చేస్తారు. భావిస్తున్నారు. వేతన కమిషన్లు దాదాపు ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి జీతాలను సవరించాయి. ఆరో వేతన కమిషన్ (2006), ఏడో వేతన కమిషన్ (2016) మూల వేతనంతో భత్యాలలో గణనీయమైన పెరుగుదలను తీసుకువచ్చాయి. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కనీస ప్రాథమిక జీతం ఆరో సీపీసీ కింద రూ. 2,750 నుంచి 7,000కి, ఏడో సీపీసీ కింద రూ. 7,000 నుంచి రూ. 18,000కి పెంచారు. ఈ నేపథ్యంలో వారు ఎనిమిదో వేతన సంఘం ద్వారా వారి జీతం ఎంత పెరుగుతుంది? అనే లెక్కలు వేసుకుంటున్నారు.

# నేను మౌనంగా ఉండడం వాళ్లకు నచ్చడం లేదు

వైసీపీ అధినేత జగన్ చేసిన ఆరోపణలపై ఆ పార్టీ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి తీవ్రంగా స్పందించారు. తాను తెలుగుదేశం పార్టీకి గానీ, చంద్రబాబుకు గానీ అమ్ముడుపోలేదని, తనపై కావాలనే కొందరు కుట్ర పన్నుతున్నారని ఆయన ఆరోపించారు. వైసీపీలోని ఓ కోటరీయే తనపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తోందని, తనను రెచ్చగొట్టి, పార్టీకి, జగన్‌కు నష్టం కలిగించేలా వ్యవహరిస్తోందని ఆయన అన్నారు. తాను మౌనంగా ఉండటం వైసీపీలోని ఒక వర్గానికి నచ్చడం లేదని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. "నాపై సోషల్ మీడియాలో అబద్ధపు పోస్టులు పెట్టారు. నన్ను కెలకటం మరియు ఇరిటేట్ చేయటం వల్ల నేను తప్పనిసరి పరిస్థితుల్లో రియాక్ట్ అవుతున్నాను" అని తెలిపారు. తన స్పందన వల్ల జగన్‌కు నష్టం కలగాలని కొందరు కోరుకుంటున్నారని, వారే తనను రెచ్చగొడుతున్నారని ఆయన ఆరోపించారు. "రాజకీయ అనుభవం లేని ఈ కోటరీ అనాలోచిత చర్యల వల్ల పార్టీలో నంబర్ 2 ప్రాధాన్యత కావాలనుకుంటున్న వారికి ప్రయోజనం ఉండవచ్చేమో కానీ జగన్ గారికి ఎలాంటి ప్రయోజనం ఉండదు" అని అభిప్రాయపడ్డారు. గత నాలుగేళ్లుగా తనను అవమానిస్తున్నారని, తనకు సంబంధం లేని స్కాముల్లో మరోసారి తనను బలిపశువును చేయాలని ఆ కోటరీ నిర్ణయించుకుందని విజయసాయిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. "లేని అభాండాల్ని నా నెత్తి మీద మరోసారి వేసుకోలేక బయటకు వచ్చాను" అని అన్నారు. 2011లో తనపై 21 కేసులు వేసుకున్నానని, ఇప్పుడు కూడా జగన్ గారు నేరుగా అడిగి ఉంటే, కోటరీ ద్వారా రుద్దే ప్రయత్నం చేయకుండా ఉంటే, సంబంధం లేకపోయినా బాధ్యత తీసుకునేవాడినేమో అని ఆయన వ్యాఖ్యానించారు. ఆ కోటరీయే తనకు వెన్నుపోటు పొడిచిందని, మూడు తరాలుగా వైయస్ కుటుంబానికి సేవ చేసిన తనను, ఆ కోటరీ మాటలు నమ్మి జగన్ పక్కన పెట్టారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "ఎవరో కోటరీ చేసిన నేరాలను తన నెత్తిన వేసుకుంటే సాయిరెడ్డి మంచోడు, అలా చేయకుంటే చెడ్డవాడు అవుతాడా? అలా చేయకుంటే వెన్నుపోటుదారుడు అవుతాడా? అలా చేయకుంటే టీడీపీకి అమ్ముడు పోయిన మనిషి అవుతాడా?" అని విజయసాయి ప్రశ్నించారు. తాను ఘట్టమనేని ఆదిశేషగిరిరావు ఇంటికి వెళ్లిన మాట వాస్తవమేనని విజయసాయిరెడ్డి అంగీకరించారు. స్వర్గీయ కృష్ణ గారి కుటుంబంతో తనకు రెండు దశాబ్దాల అనుబంధం ఉందని, తన కుమార్తె వివాహానికి కూడా వారందరూ హాజరయ్యారని గుర్తుచేశారు. అయితే, అదే సమయంలో టీడీ జనార్దన్ వారి ఇంటికి వస్తున్న విషయం తనకు తెలియదని, తమ మధ్య ఎలాంటి రాజకీయ చర్చలు జరగలేదని స్పష్టం చేశారు. ఈ జన్మకు తాను టీడీపీలో చేరే ప్రసక్తే లేదని విజయసాయిరెడ్డి తేల్చిచెప్పారు. "కలవాలని అనుకుంటే బహిరంగంగానే నారా లోకేశ్ ను, చంద్రబాబును కలుస్తా కానీ వేరేవాళ్ళతో ఎందుకు చర్చిస్తాను" అని ఆయన అన్నారు. వారు గతంలో రాజకీయ ప్రత్యర్థులని, ఇప్పుడు కాదని, ఎందుకంటే తాను ఇప్పుడు రాజకీయాల్లో లేనని పేర్కొన్నారు.

## దేశవ్యాప్తంగా వెయ్యి దాటిన కరోనా కేసులు

కేసుల సంఖ్య వంద దాటింది. దేశవ్యాప్తంగా గత వారం 752 కొత్త కేసులతోపాటు మొత్తం కొవిడ్ పాజిటివ్ కేసులు 1,009 దాటాయని కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. మహమ్మారి బారిన పడ్డ పడిన మరణించిన వారి సంఖ్య ఏడుగురికి చేరుకున్నది. ఇక కొవిడ్-19 చికిత్స కోసం ఆస్పత్రుల్లో చేరిన వారిలో 354 మంది డిశ్చార్జయ్యారు. కేరళ, తమిళనాడు, మహారాష్ట్ర, ఢిల్లీ రాష్ట్రాల్లో కొత్త కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. కొత్తగా నమోదవుతున్న కేసుల్లో అత్యధికం ఎన్‌బి.1.8.1, ఎల్ఎఫ్.7 వేరియంట్‌వే అని కేంద్ర ప్రభుత్వ సంస్థ ఇండియన్ సార్స్-కోవ్-2 జెనోమిక్స్ కన్సార్టియం (ఐఎన్ఎసఏసీవోజీ) తెలిపింది. ఎన్‌బి.1.8.1, ఎల్ఎఫ్.7 వేరియంట్లు అంత ప్రమాదకరం కాదని డబ్లూహెచ్‌వో పేర్కొంది.

## భారతీయ సంస్కృతి ప్రపంచానికి ఆదర్శం

**రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ**

ఐఐటీహెచ్‌లో ప్రారంభమైన 10వ అంతర్జాతీయ సాంస్కృతిక, సంగీత సదస్సు

సంగారెడ్డి: భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలు ప్రపంచానికి ఆదర్శమని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. దేశ సంస్కృతిలో సమాఖ్య విధానం, ధర్మం ఉందన్నారు. యువతలో భారతీయ శాస్త్రీయ సంగీతం, సంస్కృతి పట్ల మక్కువ పెంచేందుకు ఏర్పాటు చేసిన సంస్థ ఎస్‌పీఐసీఎంఏసీఏవై (సొసైటీ ఫర్ ది ప్రమోషన్ ఆఫ్ ఇండియన్ క్లాసికల్ మ్యూజిక్ అండ్ కల్చరల్ అమాంగెస్ట్ యూత్) ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్ ఐఐటీహెచ్‌లో 10వ అంతర్జాతీయ సాంస్కృతిక, సంగీత సదస్సు సోమవారం ప్రారంభమైంది. జూన్ 1 వరకు జరగనున్న ఈ సదస్సులో దేశ విదేశాలకు చెందిన సుమారు 1,500 మంది కళాకారులు, సంగీత విద్వాంసులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొననున్నారు. ఈ సదస్సు ప్రారంబోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్ మాట్లాడుతూ.. త్రిపుర రాష్ట్ర నృత్యరూపం హొజగిరిని సంరక్షిస్తుండటం, ఈ సదస్సుల్లో ఈ కళారూపాన్ని ప్రదర్శించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు కళల పట్ల అవగాహన పెంచుకోవాలని గవర్నర్ సూచించారు. భారతీయ కళలను, సంస్కృతి, సాంప్రదాయాల పట్ల యువతలో విస్తృతంగా అవగాహన కల్పిస్తున్న ఎస్‌పీఐసీ ఎంఏసీఏవై సంస్థను గవర్నర్ అభినందించారు. తొలిరోజు పద్మభూషణ్ అవార్డు గ్రహీతలు రాజా, రాధారెడ్డిల కూచిపూడి కచేరీ అలరించింది. పద్మభూషణ్ డాక్టర్ ఎన్.రాజం హిందూస్తానీ వయోలిన్ కచేరీ, గాయని అంగ్‌శైలి రాగాలు సంగీత ప్రియులను అలరించాయి.

## రాష్ట్రంలోకి నైరుతి

విశాఖపట్నం,::నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించాయి. ఈ నెల 13న అండమాన్‌కు వచ్చిన రుతుపవనాలు 24న కేరళను తాకాయి. అనూహ్యంగా సోమవారమే రాయలసీమ ప్రాంతంలోకి ప్రవేశించాయి. వాతావరణ శాఖ అంచనాలకు భిన్నంగా 10 రోజుల ముందే తొలకరి పలకరించడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం రుతుపవనాలు సీమలో ఎక్కువ ప్రాంతాలు, దక్షిణ కోస్తాలో కావలి వరకూ విస్తరించాయి. సాధారణంగా జూన్ ఐదో తేదీ నాటికి రాయలసీమ, దక్షిణ కోస్తాల్లో రుతుపవనాలు ప్రవేశించాల్సి ఉంది. అయితే ఈ ఏడాది అరేబియా సముద్రం, బంగాళాఖాతంలో అనుకూల వాతావరణం నెలకొనడంతో పది రోజుల ముందుగానే వచ్చాయి. గత ఏడాది జూన్ రెండో తేదీన రాయలసీమ, దక్షిణ కోస్తాల్లోకి రుతుపవనాలు ప్రవేశించాయి. సోమవారం అరేబియా సముద్రంలో అనేక ప్రాంతాలు, కర్ణాటకలో బెంగళూరు, మహారాష్ట్రలో ముంబై వరకూ, తమిళనాడులో మిగిలిన భాగం, తెలంగాణలో కొద్ది ప్రాంతం, బంగాళాఖాతంలో అనేక ప్రాంతాలు, ఈశాన్య భారతంలో త్రిపుర, నాగాలాండ్, అరుణాచల్‌ప్రదేశ్, అసోం, మేఘాలయలో పలు ప్రాంతాలకు రుతుపవనాలు విస్తరించాయి. రానున్న మూడు రోజుల్లో అరేబియా సముద్రం, కర్ణాటకలో మిగిలిన ప్రాంతం, మహారాష్ట్ర, తెలంగాణ, ఏపీలో కొన్ని ప్రాంతాలు, బంగాళాఖాతం, ఈశాన్య భారతంలో మిగిలిన ప్రాంతాలు, పశ్చిమ బెంగాల్ వరకూ రుతుపవనాలు విస్తరిస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.



## కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించడానికి కృషి - ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నాచారం, మే 26 ( వార్త మిర్రర్ ) :


మల్లాపూర్ డివిజన్ పరిధి ఓల్డ్ మల్లాపూర్, బీసీ ఏరియా లో 51 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు అభివృద్ధి పనులకు మరియు 12 లక్షల రూపాయలతో నాచారం( బాబానగర్) కాలనీలోని రజక శ్మశాన వాటికలో బర్నింగ్ ఫ్లాట్ ఫార్మ్, స్నానపు గదుల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి లు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో డిఈ రూపా, ఏ ఈ శ్రవంతి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు సాయిజెన్ శేఖర్, ఓల్డ్ మల్లాపూర్ వాసులు, నాచారం రజక సంఘం సభ్యులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎమ్మెల్యేకు స్థానికుల విన్నపం

నాచారం, మే 26 ( వార్త మిర్రర్ ) :

మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి సమక్షంలో స్థానికులు దుర్గా నగర్, నాచారం (బాబా నగర్ ), హనుమాన్ నగర్ కాలనీలో హిందూ ముస్లిం స్మశాన వాటిక సమస్యలపై మరియు. అంబేద్కర్ భవన్ నిర్మాణం కాలనీ లో రోడ్ల కొరకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి వినతి పత్రాన్ని అందించారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి అధికారులతో మాట్లాడి త్వరలో సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పొన్నాల మహేందర్, జరిపోతుల భాస్కర్, భూపతి అశోక్, కందుల రాజు, దేవకుమార్, పొన్నాల మూర్తి, ఎండి నయీమ్, జబ్బార్, రాజు గౌడ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## భువనగిరిలో ఘనంగా బెల్లి లలిత 26వ వర్ధంతి

### శ్రీకృష్ణ యాదవ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘన నివాళులు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

భువనగిరి పట్టణ కేంద్రంలో తెలంగాణ మలిదశ ఉద్యమ గాన కోకిల బెల్లి లలిత 26వ వర్ధంతి సందర్భంగా పట్టణంలో అమరవీరుల స్తూపం వద్ద శ్రీకృష్ణ యాదవ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు, శ్రీకృష్ణ యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు పుట్ట వీరేష్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తన ఆటపాటలతో తెలంగాణ భావజాలాన్ని ఊరూరా వ్యాప్తి చేసి ప్రజలను చైతన్య పరచిన నాయకురాలని అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, శ్రీకృష్ణ యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 26

జగిత్యాల పట్టణంలోని జవహర్ విద్యా మందిర్ లో2003-04 సం%శ్రీశ్రీ%లో పదవ తరగతి వరకు విద్యాభ్యాసం కొనసాగించిన బాలబాలికలు నేడు వివిధ రంగాలలో స్థిరపడి, ఆపాత మధుర జ్ఞాపకాల ఒడిలో సేద తీరుతున్న స్మృతులను, గురువులతో వారికి ఉన్న భయ,అభయ, మేలుకొల్పుల మార్గదర్శకాల గురుతులనూ, తత్ఫలితాలనూ నెమరు వేసుకుంటూ చంద్రునికి ఓ నూలుపోగులా గురువర్యుల చరణ ద్వంద్వముల స్పృశిస్తూ వారి బాహువులను శాలువాలతో అలంకరించి, ముంజేతి కరకమలములకు పుష్ప గుచ్ఛములను బహుకరించి, మరువలేని, మరపురాని మదినిండా గురువుల కరముల నుండి జాలువారిన గుప్పెడు గులాబీల ఆశీస్సులను పొందుతూ సంబరాలు జరుపుకున్నారు.

# రైతులు అధైర్యపడవద్దు.. అండగా ఉంటాం

**కాంగ్రెస్ ప్రభుత్వం.. రైతు ప్రభుత్వం**

**గతం కంటే వరి అధిక దిగుబడి**

**మాజీ మంత్రి జీవన్ రెడ్డి**



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 26

అకాల వర్షంతో తడిసిన ధాన్యానికి ఏలాంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేస్తామని రైతులు అధైర్య పడవద్దు అండగా ఉంటామని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. సోమవారం రాయికల్ మండలంలోని బోర్నపల్లి గ్రామంలో అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని రైతులతో కలిసి పరిశీలించారు. రైతులు ధాన్యం ఆరబెట్టగా తూకం వేయడానికి సిద్ధంగా ఉందని మళ్లీ వర్షం వచ్చే అవకాశం ఉండడంతో తూకం వేసి లారీలు తెప్పించి ధాన్యాన్ని మిల్లర్లకు తరలించాలని అధికారులను ఆదేశించారు. తమ రైతుల సమస్యను తెలుసుకొని అండగా ఉన్న జీవన్ రెడ్డికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.గతంలో కంటే ఈసారి వరి పంట అధికంగా వచ్చింది అందుకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సన్న వరి సాగుకు ప్రభుత్వం 500 రూపాయలు బోనస్ అందించి ప్రోత్సహిస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద గాని రైస్ మిలర్ల దగ్గర కానీ ఎక్కడ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే సమస్యను పరిష్కరిస్తానని రైతులకు భరోసా ఇచ్చారు. కొనుగోలు కేంద్రాలలో దాన్యం తూకం వేసే వరకు వేచి ఉండి తూకాన్ని ప్రారంభించడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్, కాంగ్రెస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కొడిపెల్లి ఆంజనేయులు, యూత్ మండల అధ్యక్షులు ఏలేటి జలంధర్ రెడ్డి,మాజీ సర్పంచ్ అత్తినేని గంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ తలారి నాగమణి రాజేష్, నాయకులు కొయ్యేడి మహిపాల్ రెడ్డి, ఉప్పు లక్ష్మణ్, సత్యం, జలపతి రెడ్డి, మధు, పాదం రాజు, జలందర్, బోధస్ జలపతి, మహేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వేసవి శిక్షణ శిబిరంలో నోట్ పుస్తకాలు పండ్ల పంపిణీ

**పాలిసెట్ లో 1441 ర్యాంక్ తో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఏలే అంజలిని సన్మానించిన**

**రాష్ట్ర బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నరసింహ కురుమ**






యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం లో జిల్లా యువజన మరియు క్రీడల శాఖ మరియు స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి వేసవి క్రీడా శిక్షణ శిబిరంలో తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నరసింహ కురుమ జన్మదిన సందర్భంగా శిక్షణ శిబిరంలో పాల్గొన్న బాల బాలికలకు నోటు పుస్తకాలను మరియు పండ్లను పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గణం నరసింహ, సిలివేరూ సైదులు, మల్లేష్, గణేష్ వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.అదేవిధంగా పదవ తరగతిలో మరియు పాలిసెట్లో 1441 ర్యాంక్ పొంది ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఏలే అశోక్ కుమార్తైన ఏలే అంజలి ని గణం నరసింహ కురుమ అభినందించి చిరు సన్మానం చేశారు



## కాటమోని సుదర్శన్ గౌడ్ దశదిన కార్యక్రమంలో పాల్గొన్న సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. మే 27 :మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జనప్రియ విలాస్‌లో నివాసం ఉండే స్వర్గీయ కాటమోని సుదర్శన్ గౌడ్ దశదిన కార్యక్రమం సోమవారం నాడు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిలి పాల్గొని గౌడ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుర్ణకంటి అర్జున్, పెద్దబావి ఆనంద్ రెడ్డి, శ్రీనివాస్ రాజ్, పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మంచి ఆలోచనలతో విశ్వ విజేతలుగా మారొచ్చు:

**-మానసిక, శారీరకంగా ధృఢంగా ఉండాలి.**

**-రావిర్యాల యోగా ఆశ్రమ విద్యార్థులకు కిచ్చెన్న పాఠాలు**

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. మే 27 :

దేశంలో ఉన్న యువతీయువకుల ఆలోచన విధానంలో మార్పులు వస్తే అనుకున్న లక్ష్యాన్ని సాధించడం పెద్ద కష్టమేమి కాదని లీడ్ ఇండియా, కెఎల్ఆర్ ట్రస్టు అధినేత, మాజీ లెక్చరర్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ రావిర్యాల శ్రీ గాయత్రి యోగా ఆశ్రమంలో రెండు రోజుల పాటు లీడ్ ఇండియా ప్రోగ్రాం నిర్వహించారు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ, నైపుణ్యాలను వెలికి తీసేందుకు లీడ్ ఇండియా టీమ్ కృషి చేస్తోందని అన్నారు.సమాజం, తల్లిదండ్రులను గౌరవిస్తూ వ్యక్తిగతంగా ఉన్నతంగా ఎలా బతకాలో శిక్షణలో పలు అంశాలపై శిక్షణ ఇస్తారు.ధైర్యసహసాలతో గొప్ప ఆలోచనలు, ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తితో ముందుకెళ్తే విశ్వనాయకత్వం వహించే మార్పు వస్తుందని రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన చిన్నారులకు పలు అంశాలపై పాఠాలు చెప్పిన కిచ్చెన్నగారు... వారితో కలిసి కింద కూర్చుని ఫోటోలు దిగారు.ఈకార్యక్రమంలో యోగా ఆశ్రమ నిర్వాహకులు, లీడ్ ఇండియా టీమ్,కెఎల్ఆర్ ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.



## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా బాధ్యతలు చేపట్టిన మిర్యాలగూడ సబ్ కలెక్టర్

మిర్యాలగూడ మే 26:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ సబ్ కలెక్టర్, ఐఏఎస్ అధికారి నారాయణ అమిత్ ను స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ గా బాధ్యతలను అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు సోమవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ గా బాధ్యతలను స్వీకరించారు.కాగా సెలవు నుండి తిరిగి వచ్చిన రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ సోమవారం రెవిన్యూ అదనపు కలెక్టర్ గా విధులలో చేరారు. ఇప్పటివరకు రెవెన్యూ అదనపు కలెక్టర్ గా ఇన్చార్జి బాధ్యతలు నిర్వహిస్తున్న మిర్యాలగూడ సబ్ కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా ఇన్చార్జి బాధ్యతలు నిర్వహిస్తున్న గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్ ఇంచార్జి బాధ్యతల నుండి వైదొలగారు. అదేవిధంగా జిల్లాలోని 7 మున్సిపాలిటీ లకు ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టనున్నారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ జిల్లా కలెక్టర్ త్రిపాఠికి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మిర్యాలగూడ, నల్లగొండ మున్సిపల్ కమిషనర్లు ఎండీ. యూసుఫ్, అహ్మద్ లు అదనపు కలెక్టర్ అమిత్ కు శుభాకాంక్షలు తెలిపారు.



## మృతుడు కుటుంబానికి ఉప్పల ట్రస్టు ద్వారా ఆర్థిక సహాయం:

కల్వకుర్తి మే 26 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మండలం పంజుగుల గ్రామానికి చెందిన పెరుమాళ్ళ వెంకటయ్య అనే భవన కార్మికుడు అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది.ఈ విషయాన్ని పంజుగుల బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్,భవన కార్మిక సంఘం అధ్యక్షుడు భోజరాజు శ్రీనివాసులు,జంగయ్య,వార్డు సభ్యుడు వెంకటయ్య, పెరుమాళ్ల గోపాల్, రోడ్డ ప్రభాకర్ ,అంజి శ్యామ్,హరీష్,రమేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.



## కొత్తపేట గ్రామ%శీ% వరకు తార్ రోడ్డు నిర్మించాలని వినతి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 26

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని కొత్తపేట గ్రామ నికి చెందిన గ్రామస్తులు సమీప మూటపల్లి గ్రామ శివారు వరకు ఉండే తార్ రోడ్డు పూర్తిగా దెబ్బతినిపోయి, ప్రయాణానికి అనుకూలించని పరిస్థితిలో ఉంది. ఈ దారిని ప్రతి రోజు గ్రామ ప్రజలు, విద్యార్థులు, వృద్దులు, అలాగే అత్యవసర సేవలైన అంబులెన్స్ వాహనాలు వినియోగించాల్సి వస్తుంది. ప్రస్తుతం రోడ్డు పరిస్థితి అత్యంత హీనంగా ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇందుకు సంబంధించి మేము అనేక సార్లు సంబంధిత గ్రామ, మండల అధికారులకు విన్నవించుకున్నప్పటికీ, ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోబడలేదు అని కలెక్టర్ కు ప్రజావాణి లో పిర్యాదు చేశారు.



## విగ్రహ ఏర్పాటు కు విరాళం అందజేసిన సాయిబాబా

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ మధురానగర్ లోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర నూతనంగా ఏర్పాటు చేస్తున్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహానికి 1,00,000 విరాళాన్ని శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు మరియు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కృష్ణ మూర్తి, కిషోర్, అవినాష్, వినయ్, సంగమేష్, సంతోష్, లడ్డు తదితరులు పాల్గొన్నారు.



## గణం నరసింహ కురుమను సన్మానించిన

### - బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్

### ఉస్మానియా యూనివర్సిటీ హార్స్ కాలేజీ ప్రాంగణంలో జన్మదిన వేడుకలు



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నరసింహ కురుమ పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్ లో జాజుల శ్రీనివాస్ గౌడ్ గణం నర్సింహ్మా కురుమ ను శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్ ఉస్మానియా యూనివ్సిటీలోని ఆర్ట్స్ కళాశాల ప్రగణమం లో కురుమ విద్యార్థుల జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ బిసి సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నర్సింహ కురుమ పుటటినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా శాలువాతో సన్మానం చేసి కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి దొడ్డి రమేష్ కురుమ, జక్కుల అనిల్ కురుమ, మహేష్ కురుమ, కించూ రాంబాబు కురుమ ,ఓయు విద్యార్థి జేఏసీ నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలుపడం జరిగింది.



## నిరుపేదలను నివసించే తాళ్లగడ్డలో ప్రత్యేక సదుపాయాలు కల్పించాలి

మిర్యాలగూడ మే 26:- (వార్త మిర్రర్) నిరుపేదలు నివసించే తాళ్ళగడ్డలో మౌలిక సదుపాయాలు కల్పించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బంటు వెంకటేశ్వర్లు కోరారు. సోమవారం తాళ్ళగడ్డలో ఎస్కే.షమీమ్ అధ్యక్షతన జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ చాలామంది నిరుపేదలు రోజువారి కూలి చేసుకొని వారికి జీవనం కొనసాగిస్తున్న సందర్భంలో తక్కువ ధరకే తాళగడ్డలో ఇళ్ల స్థలాలు వస్తున్నాయని ఆనాడు చాలామంది కొనుగోలు చేశారన్నారు. ఇండ్ల నిర్మాణాలు చేసుకొని జీవనం కొనసాగిస్తున్నారు. అలాంటి వారిని చెరువు శిఖం కింద ఉన్నాయని వీటిని తొలగించాలని అధికారులు వచ్చి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. స్వయంగా అధికారులు ఇక్కడికి వచ్చి అక్కడ నిర్మాణం చేసుకున్న ప్రజల స్థితిగతులను పూనరాలోచించి కబ్జాలో ఉన్నవారికి బే షరతుగా ఇండ్ల పట్టాలి ఇచ్చి ఆ అమాయక ప్రజలను ఆదుకోవాలని వారన్నారు కొంతమంది వ్యక్తిగత లాభాల కోసం అమాయక ప్రజలను బలి చేస్తున్నారు అలాంటి వారిని ప్రభుత్వ అధికారులు దగ్గరికి రానివ్వకుండా చేయాలని కోరారు. ప్రజలకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. సమావేశంలో భారత జాతీయ మహిళా సమాఖ్య నియోజకవర్గ కార్యదర్శి ఎర్రబోతు పద్మ, సమాఖ్య టౌన్ కార్యదర్శి వర్కింగ్ ప్రెసిడెంట్ అంజమ్మ, శ్రీనివాస్రెడ్డి, ముత్తులింగం, సులోచన, వనిత, పర్వీన్, హగ్గ పాల్గొన్నారు

# ఆర్టీఐ రాష్ట్ర ప్రధాన కమిషనర్, కమిషనర్లకు కు సత్కారం

**మెమొంటోళ్లు అందజేసి శాలువాతో సత్కరించిన స. హ. చట్టం రక్షణ సమితి సభ్యులు**

**గ్రామాలలో అవగాహన సదస్సు లు నిర్వహిస్తాం**

**ఆసక్తి కల మహిళలకు యువకులకు అరుదైన అవకాశం**

**సమాచార హక్కు చట్టం రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోర్ర కిషన్ నాయక్**







దేవరకొండ మే 27 వార్త మిర్రర్ ::తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం ప్రధాన కమిషనర్ ను, కమిషనర్లను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించిన సమాచార హక్కు చట్టం రక్షణ సమితి సభ్యులు. సోమవారం నాడు హైదరాబాదులోని సమాచార హక్కు చట్టం భవన్ లో రాష్ట్ర సమాచార కమిషనర్ లు పీవీ శ్రీనివాసరావు, దేశాల భూపాల్, బోరెడ్డి అయోధ్య రెడ్డి, మొహ్సినా పర్వీన్, వైష్ణవి లను సభ్యులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ మాట్లాడుతూ సమాచార ప్రధాన కమిషనర్ సమాచార కమిషనర్లతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలలో సమాచార హక్కు చట్టం గురించి మరింత అవగాహన కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ప్రశ్నించే అధికారం ప్రతి మానవుని హక్కు అని ప్రభుత్వాధికారులు ప్రజలకు మరింత చేరువగా పనిచేయాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామాలలో తాండాలలో సమాచార హక్కు చట్టంపై రానున్న రోజుల్లో అవగాహన సదస్సులు మరింత చేరువయ్య దిశగా ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు. అంతేకాకుండా సమాచార హక్కు చట్టం రక్షణ సమితి ప్రజల కోసం ఎల్లప్పుడు తోడ్పడుతుందని ప్రజలకు అవసరమైన సలహాలు సూచనలు ఇవ్వడంతో పాటు వారి సమస్యలను పరిష్కరించే దిశగా చట్టం పనిచేస్తుందని ఆయన అన్నారు. అంతేకాకుండా సమాచార హక్కు చట్టం రక్షణ సమితి ఆధ్వర్యంలో ఆసక్తి కలిగిన విద్యావంతులు సామాజిక స్పృహ కలిగిన వారు పనిచేయడానికి ఈ సందర్భంగా ఆహ్వానిస్తున్నామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం డి అజీమ్, రాష్ట్ర కార్యదర్శి పగిడిమర్రి యాదగిరి, కోశాధికారి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఊపందుకుంటున్న కోటి బీసీల సభ్యత్వ నమోదు

**స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనడానికి బీసీలు సిద్ధంగా ఉండాలి...**

**15 సంవత్సరాలు నిండిన ప్రతి బిసి బిడ్డలకు సభ్యత్వ నమోదు...**

**దాసు సురేశ్ ,వ్యవస్థాపక అధ్యక్షులు**

**బీసీ రాజ్యాధికార సమితి...**



హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి...కోటి సభ్యత్వాల కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత పరచడానికి సోమవారం బాగ్ లింగంపల్లిలో పలు జిల్లాల ముఖ్య నాయకులు వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ తో సమావేశమయ్యారు.. కోటి బీసీల సభ్యత్వ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అవసరమైన విధానాలను విశ్లేషించారు..స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనడానికి బీసీలు సిద్ధంగా ఉండే విధంగా జిల్లాల భాద్యులు చొరవ చూపాలన్నారు.. జిల్లాలవారీ ముఖ్య నాయకులకు క్రియాశీలక సభ్యత్వాలను అందించారు..తెలంగాణాలో బీసీల సమైక్యతను, సంఘటిత శక్తిని పెంపొందించే దిశగా ప్రతిష్టాత్మకంగా బీసీల కోటి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించామన్నారు..బీసీ రాజ్యాధికార సాధన కోసం మొదటి విడతగా పది లక్షల మంది కార్యకర్తల సభ్యత్వ నమోదును జూన్ నెల చివరి వరకు పూర్తి చేస్తామన్నారు. గ్రామ,వార్డు,మండల,బస్తీ పట్టణ ,నియోజకవర్గ, జిల్లాలా వారీగా సభ్యత్వాల నమోదు కొనసాగుతున్నదనీ తదనంతరం ఎన్నికలు జరిగే గ్రామ పంచాయితీలు , మండలాలు , నియోజకవర్గాల వారీగా పటిష్ట కమిటీల నిర్మాణం చేపట్టనున్నామని తెలియాచేసారు. 15 సంవత్సరాలు పైబడిన ప్రతీ బీసీ బిడ్డకు సభ్యత్వ నమోదు అందుబాటులో ఉండనున్నదనీ, ఆన్లైన్లో కూడా సభ్యత్వ నమోదు ఫ్రీ గా చేసుకునే వెసులుబాటు కల్పించామని దాసు సురేశ్ పేర్కొన్నారు..క్రియాశీలక నాయకులకు ఇన్సూరెన్స్ సదుపాయాన్ని కల్పించనున్నామనీ.. బీసీలకు నాయకత్వం చేపట్టాలనే ఆసక్తి కలిగిన యువ నాయకులకు,మహిళలకు అన్ని కమిటీలలో అధిక ప్రాధాన్యత కల్పించామన్నారు..స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ బిల్లును అమలు పరచి కామారెడ్డిలో కర్ణాటక ముఖ్య మంత్రి సిద్దిరామయ్యతో చేయించిన ప్రకటనను ప్రభుత్వం నిబద్ధతతో నిలుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి కోటి సభ్యత్వాల నమోదు ప్రోగ్రామ్ కన్వీనర్ వైద్య రాజగోపాల్ , స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గండి వీరేందర్ గౌడ్, మహిళా ఉపాధ్యక్షురాలు ఏరుకొండ హైమావతి, రాష్ట్ర కార్యదర్శి ముంజాల రాజేందర్ గౌడ్ , వరంగల్ జిల్లా ఇంచార్జి వంగ రవి,ఉమ్మడి వరంగల్ జిల్లా మహిళా ఇంచార్జి దేవి ,గోవిందుల జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

# దేశం,ధర్మం కోసం పోరాడిన వారి చరిత్రను భవితరాలకు అందించాలి

**అర్చకులు సనాతన ధర్మ రక్షకులు..**

**అహల్యబాయి జయంతి ఉత్సవాల కమిటీ జిల్లా కన్వీనర్ మర్రిపెల్లి సత్యమ్...**



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 26

జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలోని లలితాంబా ఆలయంలో పుణ్యశ్లోక, లోకమాత, రాజమాత రాణి అహల్యబాయి హెూల్కర్ జయంతి ఉత్సవాలలో భాగంగాఆ లయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అర్చకులను శాలువాలతో సత్కారించారు. .ఈసందర్భంగా అహల్యబాయి జయంతి ఉత్సవాల కమిటీ జిల్లా కన్వీనర్ బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ మాట్లాడుతూ అహల్యబాయి బాల్యం నుండే గొప్ప శివ భక్తురాలని ఆమె భక్తికి మెచ్చి ఎనిమిదేళ్ల వయసులోనే ఇండోర్ రాజు అయిన మల్హర్ రావు హెూల్కర్ అహల్యబాయి తండ్రిని ఒప్పించి తన కొడుకు అయిన ఖండేరావుతో వివాహం జరిపించారని అన్నారు. ఒక గొర్రెల కాపరి కుటుంబంలో పుట్టిన అహల్యబాయి పెళ్లి తర్వాత అనతికాలంలోనే భర్తను, మామను, కొడుకును కోల్పోయిన పట్టువదలని విక్రమార్కుడిలా ఇంతింతై వటుడింతై అన్నట్లుగా రాజ్యాధికారం చేతబూని స్వయంగా 500 మంది మహిళలతో సైన్యం ఏర్పాటు చేసుకొని శత్రువులపై పోరాడి తన సంస్థానాన్ని సురక్షితంగా పాలించిన గొప్ప యోధురాలు అని అన్నారు. మొఘలుల చేత ధ్వంసం చేయబడ్డ దేవాలయలైనా కాశి, మధుర, అయోధ్య, పూరి జగన్నాథ్, శ్రీశైలం, వైద్యనాథ్, కేదారినాథ్, త్రయంభకేశ్వర్ లాంటి 157 దేవాలయాలను ధార్మికమైన దాతృత్వంతో సొంతడబ్బుతో పునరుద్దరించి హిందుత్వం పట్ల, సనాతన ధర్మం పట్ల తనకున్న చిత్తశుద్దిని చాటుకున్నారని అన్నారు. అంతేకాకుండ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు అటక్ నుంచి కటక్ వరకు జీర్ణోద్ధరణకు గురైన వందలాది గుళ్లను పునర్నిర్మించారని భక్తుల సౌకర్యార్థం ధర్మశాలలు నిర్మించారని నివాస ప్రాంతాలకు దూరంగా ఉన్న ఆలయాలకు భక్తులు నడవడానికి వీలుగా రోడ్లను నిర్మంచారని అన్నారు. ఇలాంటి చరిత్ర కలిగిన భారతదేశ రాణుల, రాజుల చరిత్రను బావితరాలకు తెలియనీయకుండా భారతీయ సనాతన ధర్మాన్ని మరుగున పడేసేందుకు స్వాతంత్ర్యనంతరం వరుసగా అయిదు పర్యాయాలు కాంగ్రెస్, కమ్యూనిస్ట్ భావజాలం ఉన్నవారిని విద్యా మంత్రులుగా చేసి భారతీయుల అసలైన చరిత్రను భ్రష్టు పట్టించి అక్బర్, బాబర్, అలెగ్జాండర్ ల చరిత్రను మాత్రమే పాఠ్యపుస్తకాల్లో చేర్చి భారతీయ విద్యార్థుల మస్తకంలోకి పుస్తకం రూపంలో ప్రాథమిక దశనుండే విషం ఎక్కించారని అయినా భారతీయ జీవన విధానం, సనాతన దర్మాన్ని అంతం చేయలేకపోయారని దానికి స్ఫూర్తి అహల్య బాయి లాంటి వారియొక్క కృషి, పట్టుదల, పరిపాలన విధానమే కారణం అని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కూడ రాణి అహల్యబాయిని స్ఫూర్తిగా తీసుకొని అమెరికా, లండన్, సౌదీ, దుబాయ్ ఇతర దేశాలలో గుళ్ళు నిర్మించారని అదే స్ఫూర్తితో ఆపరేషన్ సిందూర్ పేరుతో సోఫియా ఖురేషి, వ్యోమిక సింగ్ లు పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులను మట్టికరిపించారని అన్నారు. రానున్న నూతన విద్యా విధానంలో భారతదేశ వీరుల చరిత్రను పాఠ్యపుస్తకాల్లో పాఠ్యాంశాలుగా చేర్చి భావితరాలకు భారతీయుల గొప్పతనాన్ని తెలియజెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎన్నో దేశాలు కాలగర్భంలో కలిసిపోయినా సనాతన ధర్మం ఇంకా బతికి ఉండి ప్రపంచానికి దిశ నిర్దేశం చూపించే స్థాయిలో ఉందంటే దానికి మూల కారణం అర్చకులేనని వారి సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో-కన్వీనర్ సురతాని భాగ్యలక్ష్మి,కమిటీ సభ్యులు సంబారి కళావతి, దురిశెట్టి మమత, రాయికల్ పట్టణ అధ్యక్షులు కుర్మ మల్లారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, భూమేష్, అందె శంకర్, గంగరాజం, అశోక్, అజయ్, శంకర్, లక్ష్మి, గంగాధర్, వెంకటాద్రి, జలందర్, వాసం నర్సయ్య, గద్దె సుమన్ తదితరులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థ ఎన్నికలకు క్షేత్ర స్థాయిలో ముమ్మరంగా పరిశీలన

మిర్యాలగూడ మే 26:- (వార్త మిర్రర్) స్థానిక సంస్థలకు త్వరలో ఎన్నికలు నిర్వహించేందుకు క్షేత్ర స్థాయిలో కసరత్తులు మొదలైనట్టేనని అధికారుల కదలికలు చూస్తే అర్థమవుతుంది. గ్రామపంచాయతీల వార్డుల విభజన, ఓటర్ల జాబితా సిద్ధం చేయడం ఎన్నికలకు ప్రభుత్వం వెళ్లనుందా అనేది అర్థమవుతుంది. అదేవిధంగా పట్టణ, నగర పరిధిల్లో 30 మున్సిపాలిటీల్లో వార్డుల పునర్విభజన, గ్రామాల విలీనం ప్రక్రియ ప్రారంభించేందుకు రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ కమిషనర్ అండ్ డైరెక్టర్ టికె.శ్రీదేవి ఆయా మున్సిపాలిటీలకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ ఈ నెల 20న ఆదేశాలు జారీ చేశారు. ఆదేశాల్లోనీ సబ్జెక్టులో మున్సిపల్ ఎన్నికలు -2025గా పేర్కొనడంతో ఎన్నికలు నిర్వహించనున్నారన్న సంకేతాలు వస్తున్నాయి. అదిగాక జూన్ 2 నుండి మున్సిపాలిటీల్లో వంద రోజుల కార్యక్రమం ప్రారంభించనుండటం అందులో పట్టణాభివృద్ధి సంబంధిత అంశాలు ఉండటం గమనార్హం.

